ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో భాగంగా రెండో రోజు తింపులోని గ్లిమితాంగ్ స్టేడియంలో నిర్వహించనున్న కాలచక్ర సాధికారత కార్యక్రమంలో పాల్గొంటారు.
2. బొత్సవానలోని Gaborone లో ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బొత్సవాన అధ్యక్షులు Duma Boko తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.
3. ఈరోజు దేశంలో ప్రజా సేవా ప్రసార దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. ఈ రోజు ప్రపంచ న్యుమోనియా దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రతి బిడ్డను న్యుమోనియా నుండి రక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు.

--------------------

**REV.PM- BHUTAN VISIT**

భూటాన్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండో రోజు తింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో నిర్వహించనున్న కాలచక్ర సాధికారత కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ఉత్సవం మూడు రోజుల పాటు జరిగే కాలచక్ర సాధికారత, ఇది టిబెటన్ బౌద్ధమతంలో సంక్లిష్టమైన, విస్తృతమైన ఆచారం, జ్ఞానోదయం సాధించడానికి అవసరమైన నిర్దిష్ట ధ్యాన పద్ధతులను చేపట్టే శక్తిని ప్రసాదిస్తుంది. కాలచక్ర దీక్ష సమయం, విశ్వం, మానవ అనుభవాల ఐక్యతను సూచిస్తుంది. కాలచక్ర సాధికారత కార్యక్రమానికి ఆధ్యాత్మిక గురువు జే ఖెన్పో అధ్యక్షత వహిస్తున్నారు. గ్లోబల్ పీస్ ప్రార్థన ఉత్సవంతో పాటు, కాలచక్ర కళ, కళాఖండాల ప్రదర్శన అలాగే కాలచక్రపై పండిత సెమినార్లు కూడా జరుగుతాయి. నరేంద్ర మోదీ నిన్న

తింపులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్గ్యేల్ వాంగ్చుక్ తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంపొందించడానికి బలోపేతం చేయడానికి ఇద్దరు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ ప్రపంచ అంశాలపై కూడా వారు చర్చలు జరిపారు. తాషిచోడ్జోంగ్‌లోని గ్రాండ్ కుయెన్రే హాల్‌లో ప్రస్తుతం ప్రతిష్టించిన మన దేశం నుండి వెళ్లిన బుద్ధుని పవిత్ర పిప్రాహ్వా అవశేషాల ఎదుట వారు ప్రార్థనలు చేశారు. భారత్, భూటాన్ మధ్య ఇంధన భాగస్వామ్యంలో ఒక మైలురాయి అయిన 1020 మెగావాట్ల పునాట్సంగ్‌చు-II జలవిద్యుత్ ప్రాజెక్టును ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభించారు. భూటాన్‌లో ఇంధన ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి భారత ప్రభుత్వం భూటాన్‌కు నాలుగు వేల కోట్ల రూపాయల రాయితీ లైన్ ఆఫ్ క్రెడిట్‌ను ప్రకటించింది.

**NSD**

--------------------------

**PRESIDENT-BOTSWANA**

Botswana లోని Gaborone లో ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము  బోత్సవాన అధ్యక్షులు Duma Boko తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ద్వైపాక్షిక సహకార సంబంధాలలో ఉమ్మడి ప్రజాస్వామిక విలువలను పరస్పరం గౌరవంచుకోవడంపై వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్యం, ఔషధరంగం, రక్షణ, పౌర సంబంధాల రంగాల్లో మరింతగా పెంచుకోవడంపై ఇద్దరు నాయకులు చర్చిస్తారని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

--------------------------

**JAISHANKAR-CANADA G7**

ఈరోజు కెనడాలోని ఒంటరియోలో విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. కెనడా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అనిత ఆనంద్ ఆహ్వాన మేరకు భారత విదేశాంగ మంత్రి ఈ సమావేశానికి హాజరవుతున్నారు. జీ7

విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా డాక్టర్ జయశంకర్ ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారని విదేశాంగ శాఖ తెలియజేసింది. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అవసరమైన భాగస్వామ్యాల కోసం అంతర్జాతీయ వేదికల పైన వర్ధమాన దేశాల స్వరం వినిపించేందుకు భారత్ కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------------

**MORN. SHAH MEETING-CAR INCIDENT**

ఢిల్లీ బాంబు పేలుడు సంఘటనతో సంబంధం ఉన్న వారందరిపైన కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడుతో ప్రమేయం ఉన్న ప్రతి వ్యక్తిని గాలించి పట్టుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఢిల్లీ పేలుడు నేపథ్యంలో రెండు ఉన్నత స్థాయి భద్రత సమావేశాలు నిర్వహించారు. రెండవ సమావేశానికి నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డైరెక్టర్ జనరల్, నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ సర్వీసెస్ డైరెక్టర్ మొదలైన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశానికి కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, ఢిల్లీ పోలీస్ కమిషనర్, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ తదితర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. ఈ పేలుడు సంఘటనపై దర్యాప్తును కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కి అప్పగించింది. ఢిల్లీలో అన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను నిఘాను మరింతగా కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా ఢిల్లీ మెట్రో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను రేపటి వరకు మూసి ఉంచుతారని ఢిల్లీ మెట్రో సంస్థ తెలియజేసింది.

**NSD**

-------------------------

**MORN. PUBLIC BROADCASTING DAY**

ఈరోజు దేశంలో ప్రజా సేవా ప్రసార దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది నవంబర్ 12వ తేదీన మహాత్మా గాంధీ రేడియో ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన చారిత్రాత్మక ప్రసంగాన్ని స్మరించుకునేందుకు ప్రజా సేవా ప్రసార దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947లో నవంబర్ 12వ తేదీన మహాత్మా గాంధీ ఢిల్లీలోని బ్రాడ్ కాస్టింగ్ హౌస్ ఆకాశవాణి కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజా సేవా ప్రసార దినోత్సవం జరుపుకుంటారు. పాకిస్తాన్ నుంచి నిర్వాసితులై, కురుక్షేత్రంలో తలదాచుకున్న భారతీయులను ఉద్దేశించి దీపావళి పండుగ నాడు మహాత్మా గాంధీ ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు. ఆకాశవాణి స్టూడియోలను మహాత్మా గాంధీ సందర్శించడం అదే మొదటిసారి, చివరిసారి. ఆనాడు జరిపిన రికార్డింగ్ ను ఇప్పటికీ ప్రసార భారతి ప్రాచీన రికార్డుల భాండాగారంలో పొందుపరిచి ఉంచారు. 2008లో అప్పటి సమాచార ప్రసార శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ నవంబర్ 12వ తేదీని ప్రజా సేవా ప్రసార దినోత్సవాన్ని జరుపుకోనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే...

**NSD**

--------------------------

**MORN. BIHAR - ASSEMBLY ELECTION**

బీహార్ శాసనసభ రెండవ,చివరి విడత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 66.91 శాతం మేరకు పోలింగ్ నమోదయింది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో ప్రధాన కమిషనర్ గణేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ బీహార్ ఓటర్లు స్వతంత్ర భారత్ లో తొలిసారిగా చరిత్ర సృష్టించారని 1951 నుంచి జరిగిన అన్ని ఎన్నికల్లోకి ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ శాతం అతి ఎక్కువగా నమోదైందని అన్నారు. ఈసారి ఎన్నికల్లో మహిళ ఓటర్లు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హమని చెప్పారు. బిహార్ శాసన సభ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరిగాయి.

**S/B - GYANESH KUMAR**

**NSD**

--------------------------

**NADDA-PNEUMONIA DAY**

ఈ రోజు ప్రపంచ న్యుమోనియా నివారణ దినోత్సవం జరుపుకుంటున్నారు. ప్రతి బిడ్డను న్యుమోనియా నుండి రక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు. బలమైన ఆరోగ్య వ్యవస్థల ద్వారా, సమాజ అవగాహన ద్వారా బాల్యంలోనే న్యుమోనియాను తగ్గించడానికి ప్రభుత్వం SAANS చొరవను ప్రారంభించిందని నడ్డా సామాజిక మాధ్యమ పోస్టులో తెలియజేశారు.

**NSD**

-------------------------

**DHARMENDRA**

ప్రముఖ సినీ నటుడు ధర్మేంద్ర ఈ ఉదయం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. మీడియా గానీ, ప్రజలు గానీ రకరకాల ఊహాగానాలకు దూరంగా ఉండాలని, ఆయన వ్యక్తిగత గోప్యతను గౌరవించాలని ధర్మేంద్ర కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో అభ్యర్థించారు. 89 ఏళ్ల ధర్మేంద్ర త్వరగా కోలుకోవాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీర్ఘాయుష్షు పొందాలని ప్రార్థనలు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

**NSD**

-------------------------

**INDIA-CUBA-MOU**

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి భారత్, క్యూబాలు హవానాలో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి, ఇందులో నేర విషయాలలో పరస్పర చట్టపరమైన సహాయంపై ఒప్పందం ఒకటి కాగా, సాంస్కృతిక మార్పిడి సహకారంపై ప్రోటోకాల్ ఒప్పందాలు ఉన్నాయి. కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా, క్యూబా విదేశాంగ తాత్కాలిక మంత్రి గెరార్డో పెనాల్వర్ పోర్టల్ మధ్య జరిగిన సమావేశంలో ఈ ఒప్పందంపై సంతకం చేశారు.

**NSD**

-------------------------

**IRAQ- COUNTING**

ఇరాక్‌లో 329 పార్లమెంటరీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. దేశంలోని 21 మిలియన్ల నమోదిత ఓటర్లలో 55 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఇరాక్ ఎన్నికల సంఘం తెలిపింది. నిన్న జరిగిన ఎన్నికల్లో మొత్తం 7,743 మంది అభ్యర్థులు పోటీ చేశారు,

**NSD**

-------------------------

President Droupadi Murmu will hold bilateral talks with President Duma Boko of Botswana in Gaborone today. They will discuss and explore new avenues for enhancing bilateral cooperation in areas such as trade and investments, technology, energy, agriculture, health, pharmaceuticals, defence, and people-to-people ties. President Droupadi Murmu will also address the Parliamentarians, interact with members of the Indian community and visit sites of historic significance in Botswana during her visit. Several dignitaries from Botswana will also call on her.

**<><><>**

Union Home Minister Amit Shah has said that everyone involved in Delhi blast incident will face the full wrath of investigating agencies. He chaired the high-level security review meetings with senior officials in New Delhi yesterday, to assess the situation following the car blast near the Red Fort in the national capital on Monday. He instructed the officials to hunt down each and every culprit behind the Delhi blast incident.

Meanwhile, the Home Ministry has handed over the probe into the incident to the National Investigation Agency. Delhi Police has registered a case under various Sections of the Unlawful Activities (Prevention) Act, Explosives Act, and Bharatiya Nyaya Sanhita.

Delhi Metro Rail Corporation has informed that Lal Qila Metro Station will remain closed due to security reasons. It said that all other stations are functional as normal. The Red Fort will also remain shut for visitors till tomorrow.

**<><><>**

Polling in Bihar Assembly elections has concluded with a historic highest ever voter turnout of 66.91 per cent. The polling was held in two phases on 6th November and 11th November for all 243 Assembly constituencies.

Talking to reporters in New Delhi, the Chief Election Commissioner Gyanesh Kumar said that the voters of Bihar have created history in independent India. He said, in all the elections took place since 1951, the highest voting percentage was recorded in 2025 which is approximately 66.9 per cent.

**[S/B- GYANESH KUMAR -ECI- SI - 30 SECS ]**

**MK DP-II**

**12.11.2025**

**IRAQ- COUNTING**

In Iraq, counting of votes is underway for 329 Parliamentary seats. The Iraqi electoral commission said that turnout was 55 percent of the country's 21 million registered voters. A total of 7,743 candidates contested the elections yesterday, including 2,247 women.

Prime Minister Mohammed Shia al-Sudani is seeking a second term.

Under the law, 25 percent of seats are reserved for women, while nine are allocated for religious minorities.

In an electoral system that many believe favours larger parties, just 75 independent candidates are standing.

It is the sixth election held in the now relatively stable country since the US-led invasion toppled longtime ruler Saddam Hussein in 2003.

**mk/NET/0935hrs**

**MN DP-II**

**12.11.2025**

**INDIA-CUBA-MOU**

In a significant development to strengthen bilateral ties, India and Cuba signed a Memorandum of Understanding MoU in Havana, which includes a Treaty on Mutual Legal Assistance in Criminal Matters and a Protocol on Cultural Exchange and Cooperation. The agreement was signed during a meeting between Union Minister of State for External Affairs Pabitra Margherita and Cuba's Acting Minister of Foreign Affairs Gerardo Penalver Portal. The MoS and Acting Cuban Foreign Minister also reviewed progress in bilateral cooperation and discussed expanding engagement in fields of interest during the meeting.

Mr. Gerardo Penalver also expressed gratitude for India's support following the hurricanes that struck the Cuban archipelago in recent years,

noting in particular the recent aid after Hurricane Melissa, which included 20 tonnes of humanitarian assistance and a mobile field hospital to provide medical care to those affected in eastern Cuba.

**<><><>NEELAM/IANS/1044**

**MN DP-1 12.11.2025**

**NADDA-PNEUMONIA DAY**

Union Minister of Health and Family Welfare Jagat Prakash Nadda today reaffirmed the Government's commitment to protect every child from pneumonia on World Pneumonia Day. In a social media post, Mr Nadda informed that the Government has launched the **Social Awareness and Action to Neutralize Pneumonia Successfully-SAANS** initiative to reduce childhood pneumonia through strong health systems and community awareness. The Minister further highlighted that the campaign's message of **Pneumonia nahi, toh bachpan sahi** inspires collective action for prevention and timely care.

**SAMARTH/1126**

**MN::DIVYA DP-I 12.11.2025**

**DHARMENDRA**

The 89 yrs old Veteran cine star Dharmendra has been discharged from hospital this morning.

An official statment issued by Dharmendra' s family has has requested the media and the public to refrain from any further speculation and respect his privacy. It also thanked everyone for prayers and good wishes for his recovery, good health, and long life.

**BHAVANA GOKHALE ,MUMBAI, MAIL, 1040 HRS**

**MK :: AP MP-II 12.11.2025**

**REV.PM- BHUTAN VISIT**

Prime Minister Narendra Modi will be participating in Kalachakra Empowerment ceremony being organised at Changlimithang Stadium in Thimpu on the second day of his visit to Bhutan. The festival is a three

days of Kalachakra empowerment, a complex and extensive ritual in Tibetan Buddhism that grants empowerment conferring the power to undertake specific meditative practices for achieving enlightenment. The Kalachakra Initiation symbolises the union of time, cosmos, and human experience.

Kalachakra empowerment ceremony is being presided over by his holiness Je Khenpo. Alongside the Global Peace Prayer Festival, there will be an exhibition of Kalachakra art and artefacts as well as scholarly seminars on Kalachakra.

Mr Modi received an audience with the King of Bhutan, Jigme Khesar Namgyel Wangchuck in Thimpu yesterday. The two leaders exchanged views to further enhance and strengthen bilateral ties. They also held discussions on regional and global issues of mutual interest.

They prayed before the Holy Piprahwa Relics of Lord Buddha from India, currently enshrined at the Grand Kuenrey Hall, Tashichhodzong. Both the leaders jointly inaugurated the 1020 MW Punatsangchuu-II Hydroelectric Project, a milestone in energy partnership between India and Bhutan. They also witnessed exchange of three MoUs in the fields of renewable energy, mental health services, and healthcare to further strengthen bilateral cooperation. The Government of India has announced a concessional Line of Credit of four thousand crore rupees for Bhutan to fund energy projects in Bhutan.<><><>

**Sweta Singh/Thimpu/mail/ 0640HRS**